الدِّينَ ۥ حُنَفَآءَ وَيُقِيمُوا۟ ٱلصَّلَوٰةَ وَيُؤْتُوا۟ ٱلزَّكَوٰةَ ۚ وَذَٰلِكَ دِينُ ٱلْقَيِّمَةِ ۝

తమ ధర్మాన్ని (భక్తిని) కేవలం ఆయన కొరకే ప్రత్యేకించుకోవాలని, నమా'జ్‌ను స్థాపించాలని మరియు 'జకాత్ ఇవ్వాలని. ఇదే సరైన ధర్మము.

إِنَّ ٱلَّذِينَ كَفَرُوا۟ مِنْ أَهْلِ ٱلْكِتَٰبِ وَٱلْمُشْرِكِينَ فِى نَارِ جَهَنَّمَ خَٰلِدِينَ فِيهَآ ۚ أُو۟لَٰٓئِكَ هُمْ شَرُّ ٱلْبَرِيَّةِ ۝

**6**. నిశ్చయంగా, సత్యతిరస్కారులైన గ్రంథప్రజలు మరియు బహుదైవారాధకులు, నరకాగ్నిలోకి పోతారు. వారందులో శాశ్వతంగా ఉంటారు. ఇలాంటివారే, సృష్టిలో అత్యంత నికృష్ట జీవులు.[1]

إِنَّ ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ أُو۟لَٰٓئِكَ هُمْ خَيْرُ ٱلْبَرِيَّةِ ۝

**7**. నిశ్చయంగా, విశ్వసించి సత్కార్యాలు చేసేవారు, వారే సృష్టిలో అందరికంటే ఉత్కృష్టజీవులు.

جَزَآؤُهُمْ عِندَ رَبِّهِمْ جَنَّٰتُ عَدْنٍ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَٰرُ خَٰلِدِينَ فِيهَآ أَبَدًا ۖ رَّضِىَ ٱللَّهُ عَنْهُمْ وَرَضُوا۟ عَنْهُ ۚ ذَٰلِكَ لِمَنْ خَشِىَ رَبَّهُۥ ۝

**8**. వారికి తమ ప్రభువు నుండి లభించే ప్రతిఫలం శాశ్వతమైన స్వర్గవనాలు. వాటిలో క్రింద సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి. వారు, వాటిలో శాశ్వతంగా కలకాలముంటారు. అల్లాహ్ వారితో ప్రసన్నుడవుతాడు[2] మరియు వారు ఆయనతో సంతుష్టులవుతారు. ఇదే తన ప్రభువుకు భయపడే వ్యక్తికి లభించే ప్రతిఫలం.

## 99. సూరహ్ అ'జ్-'జిల్‌జాల్

سُورَةُ الزَّلْزَلَةِ

అ'జ్-'జల్‌జలహ్: The Earthquake, భూకంపం, ఇది సూరహ్ అ'జ్-'జిల్‌జాల్ అని కూడా అనబడుతుంది. ఇది మొదటి మదీనా కాలంలో అవతరింపజేయబడింది. ఇందులో **8** ఆయతులున్నాయి.

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ ۝

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

إِذَا زُلْزِلَتِ ٱلْأَرْضُ زِلْزَالَهَا ۝

**1**. భూమి తన అతి తీవ్రమైన (అంతిమ) భూకంపంతో కంపింపజేయబడినప్పుడు![3]

---

**1**. ఇది అల్లాహ్ (సు.తా.) ప్రవక్త ('అలైహిమ్ స.)లను మరియు ఆయన గ్రంథాలను తిరస్కరించే వారి గతి. వారు అతి అధమమైన జీవులుగా పేర్కొనబడ్డారు.

**2**. చూడండి 9:72.

**3**. ఇది మొదటి సారి బాకా ఊదబడినప్పుడు సంభవిస్తుంది.

وَأَخْرَجَتِ الْأَرْضُ أَثْقَالَهَا ۝٢

2. మరియు భూమి తన భారాన్నంతా తీసి బయట పడవేసినప్పుడు![1]

وَقَالَ الْإِنسَانُ مَا لَهَا ۝٣

3. మరియు మానవుడు: "దీనికి ఏమయింది?" అని అంటాడు.

يَوْمَئِذٍ تُحَدِّثُ أَخْبَارَهَا ۝٤

4. ఆ రోజు అది తన సమాచారాలను వివరిస్తుంది.[2]

بِأَنَّ رَبَّكَ أَوْحَىٰ لَهَا ۝٥

5. ఎందుకంటే, నీ ప్రభువు దానిని ఆదేశించి ఉంటాడు.

يَوْمَئِذٍ يَصْدُرُ النَّاسُ أَشْتَاتًا لِّيُرَوْا أَعْمَالَهُمْ ۝٦

6. ఆరోజు ప్రజలు తమతమ కర్మలు చూపించబడటానికి వేర్వేరు గుంపులలో వెళ్తారు.

فَمَن يَعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ خَيْرًا يَرَهُ ۝٧

7. అప్పుడు, ప్రతివాడు తాను రవ్వంత (పరమాణువంత) మంచిని చేసిఉన్నా దానిని చూసుకుంటాడు.[3]

وَمَن يَعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ شَرًّا يَرَهُ ۝٨

8. మరియు అలాగే, ప్రతివాడు తాను రవ్వంత (పరమాణువంత) చెడును చేసి ఉన్నా దానిని చూసుకుంటాడు.

## 100. సూరహ్ అల్-'ఆదియాత్

سُورَةُ الْعَادِيَاتِ

అల్-'ఆదియాత్: యుద్ధాశ్వాలు, The Chargers, Those That Run, వడిగా పరిగెత్తే గుర్రాలు. ఇది సూరహ్ అల్-'అస్ర్ (103) తరువాత అవతరింపజేయబడింది, మొదటి మక్కా కాలంలో. ఇందులో **11** ఆయతులున్నాయి.

---

1. ఇది రెండవసారి బాకా ఊదబడినప్పుడు జరుగుతుంది. ఆ రోజు భూమి తనలో పాతబడిన వారినంతా బయటవేస్తుంది. వారంతా సజీవులై లేచి బయటికి వస్తారు.
2. దాని సమాచారాలు ఇలా ఉంటాయి, దైవప్రవక్త ('స'అస) అన్నారు: "ప్రతివ్యక్తి భూమిపై చేసిన కర్మలన్నింటికీ, అది సాక్ష్య మిస్తుంది: 'ఈ ఈ వ్యక్తి ఈ ఈ కర్మలు, ఈ ఈ రోజులలో చేశాడని, తెలుపుతుంది.' " (తిర్మిజీ', ముస్నద్ అ'హ్మద్-2/374).
3. జ'ర్రతున్: దీనికి వేర్వేరు వ్యాఖ్యానాలు ఇవ్వబడ్డాయి. 1) చీమకంటే చిన్న వస్తువు - షౌకానీ. 2) మానవుడు భూమిపై చెయ్యికొట్టి పైకి లేపిన తరువాత దానికి అంటుకునే దుమ్ము. 3) ఒక రంధ్రం నుండి వచ్చే సూర్యకిరణాలలో తేలియాడుతూ కనిపించే ధూళి. 4) పరమాణువు.